

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


పాక్ నిష్క్రమణ- సెమీఫైనల్ వేదికలు ఖరారు..!




సంపుటి : 14 సంచిక : 61 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 01-03-2026 పేజీలు :12 వెల :03/-


## జిల్లాలో పింఛన్ల పండుగ రూ. 103.86 కోట్ల పంపిణీ ప్రారంభం





- వృద్ధుల శరణాలయంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి
- జిల్లావ్యాప్తంగా 2.36 లక్షల మందికి 'ఎన్టీఆర్ భరోసా'

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మార్చి నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లావ్యాప్తంగా ఉన్న 2,36,152 మంది లబ్ధిదారులకు రూ. 103.86 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వెల్లడించారు. ఒకరోజు ముందుగానే.. ఆత్మీయంగా! మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే శనివారమే పింఛన్ల పంపిణీని చేపట్టింది. ఈ సందర్భంగా స్థానిక మద్దూర్ నగర్‌లోని 'అమ్మ వృద్ధుల శరణాలయం'లో కలెక్టర్ స్వయంగా పింఛన్లను అందజేశారు. శరణాలయంలో ఉంటున్న లక్ష్మికి వితంతు పింఛన్, లక్ష్మీ దేవి, అంబు, కృష్ణమ్మ, సర్వేశ్వరమ్మ, సంజమ్మలకు వృద్ధాప్య పింఛన్లు, అలాగే శశికళ, నాగవేణి, ఈశ్వరమ్మలకు వైకల్య పింఛన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. యోగక్షేమాలపై ఆరా: పింఛన్ నగదును అందజేస్తూ కలెక్టర్ వృద్ధులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రతి నెలా పింఛన్ సరైన సమయానికి అందుతుందా? అని ఆరా తీశారు. వారి ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల పట్ల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అన్ని రకాల వసతులు కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకాను ప్రారంభించిన ప్రధాని మోడి



రాజస్థాన్ : దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈరోజు ఉదయం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు విజయనగరం జిల్లా రావివలసలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణలో మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్‌లోని కోఠిలో ప్రారంభిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 6.75 లక్షల మందికి ఈ వ్యాక్సిన్ పంపిణీ చేస్తారు.

## రూ.5,456 కోట్లతో టిటిడి బడ్జెట్

'శ్రీవారి ముడుపు పత్రం' పథకం ప్రారంభం

అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు : టిటిడి చైర్మన్



2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వమూ ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఇఒ ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిటిడి చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు రూ.118.89 కోట్లు కేటాయించామని, యాత్రికుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం 'శ్రీవారి ముడుపు పత్రం' పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం యాత్రికులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారని, ఇందుకు బదులుగా తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో యుపిఐ ద్వారా చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చన్నారు.

## కాకినాడ జిల్లా బాణాసంచా పేలుళ్ల ఘటన భారీ సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

కాకినాడ జిల్లా, ఫిబ్రవరి 28



కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటనపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు.. కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు.

## శారద పీఠం భూముల విషయంలో వెనక్కి తగ్గిన రేవంత్ రెడ్డి



ప్రజావ్యతిరేక నిర్ణయాలతో పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి మరోసారి వెనకడుగు వేశారు. కోకాపేటలోని శారద పీఠం భూముల విషయమై రేవంత్ వెనక్కి తగ్గారు. ఈ భూములను జలమండలికి కేటాయిస్తూ, పీఠం భవనాన్ని కూల్చివేయడానికి అధికారులు ప్రయత్నించడాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్లనే కాదు గుళ్లు, మఠాలను కాంగ్రెస్ ప్రభుత్వం వదలడం లేదని హరీశ్ రావు నిలదీయడంతో సీఎం రేవంత్ యూ టర్న్ తీసుకున్నారు.

## కేంద్రానికి కోర్టు తీర్పు ఒక దెబ్బ




మోడీ, అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలి. విజయన్ నేతృత్వంలోనే కేరళ ఎన్నికలకు లెఫ్ట్‌ఫ్రంట్. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబిం. కేంద్ర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను వేటాడుతున్న బిజెపి ప్రభుత్వానికి మద్యం కేసులో కోర్టు తీర్పు ఒక దెబ్బ అని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ఇది బహిరంగ యుద్ధమే



22 మిలటరీ లక్ష్యాలపై దాడులు, 274మంది మృతి : ప్రకటించిన పాక్. తమ డ్రోన్ దాడుల్లో 55 మంది పాక్ సైనికులు చనిపోయారన్న తాలిబన్. రష్యా, చైనా సహా పలు దేశాల ఆందోళన మధ్యవర్తిత్వానికి సిద్ధమైన ఇరాన్ నెలల తరబడి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో తాజాగా ఉద్రిక్తతలు పెచ్చరిల్లాయి.

## ఫలించిన శామ్‌సంగ్ కార్మికుల పోరాటం




రక్షిత కార్మికులుగా ఎస్ఐడబ్ల్యుయు నేతలకు గుర్తింపు. తమిళనాడు ప్రభుత్వం వెల్లడి. శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్ఐడబ్ల్యుయు) ఆఫీస్ బేరర్లు 19మందిని రక్షిత కార్మికులుగా తమిళనాడు ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ప్రకటించింది.

## రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి

-సెన్సెక్స్ భారీ పతనం



దేశీయ స్టాక్ మార్కెట్లలో వారాంతాన అమ్మకాల సునామీ చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం 2025-26 డిసెంబర్ త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధి రేటును ప్రకటించినప్పటికీ మదుపర్లలో నెలకొన్న అంతర్జాతీయ భయాలు మార్కెట్లను కుప్పకూల్చాయి. ఒక్క పూటలో రూ.5 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలతో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ప్రధానంగా ఎఫ్ఎంసిజి, ఆటో, రియాలిటీ, ఫార్మా రంగాల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. శుక్రవారం ఉదయం 82,220 పాయింట్ల వద్ద నష్టాలతోనే ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఏకంగా 961.42 పాయింట్లు కోల్పోయి 81,287కు పరిమితమయ్యింది. నిఫ్టీ కూడా కీలకమైన 25,200 మార్కు దిగువకు పడిపోయింది. రూ.5 లక్షల కోట్ల మేర పతనమై రూ.463 లక్షల కోట్లకు పడిపోయింది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినవోత్సవం (నేషనల్ సైన్స్ డే)




**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 28):-**
బేతంచెర్ల మండలం ముద్దవరం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల నందు జాతీయ విజ్ఞాన దినోత్సవం ( నేషనల్ సైన్స్ డే ) జరుపుకోవడం జరిగింది. వన్నూరు సాహెబ్ సహకారంతో ప్రతిభ కనబరిచిన పిల్లలందరికీ ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధీంద్ర కుమార్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సురా మధు సుధాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు





**పల్లెవెలుగు బేతంచెర్ల (ఫిబ్రవరి 28):--**

బేతంచెర్ల మండలంలోని గోరుమాన్ కొండ మెట్ట వద్ద గల ఏ.పీ మోడల్ స్కూల్ నందు సర్ సి.వి రామన్ జన్మదినం సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన అగ్నిపర్వత, భూకంప, వాతావరణ ,పర్యావరణ, నూతన వ్యవసాయం,బిందు సేద్యం , వంటి వివిధ రకాల సైన్స్ నమూనాలతో అనేకమంది ఆశ్చర్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియ దాస్ మాట్లాడుతూ 1928 లో సర్ సి.వి రామన్ కనిపెట్టినటువంటి "కాంతి పరిక్షేపణ" సిద్ధాంతం ప్రపంచ ప్రఖ్యాతి గాంచి విశ్వవ్యాప్తమైందని, ఈ సిద్ధాంతాన్ని గుర్తిస్తూ 1930 సంవత్సరంలో ఆయనకు సైన్స్ విభాగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నోబెల్ బహుమతి లభించడం జరిగిందని, భవిష్యత్తులో ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణ చేస్తూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశ నుంచి విశ్వవ్యాప్తం చేస్తూ భారతదేశ ప్రగతిని అంతర్జాతీయంగా ప్రకటించడం కోసం తమ ఆలోచనలకు పదును పెట్టాలని చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుంటూ సైన్స్ ఉపాధ్యాయుల ద్వారా పరిశోధనలపై అవగాహన పెంచుకుంటూ అడుగులు ముందుకు వేస్తే ఒక సివి రామన్ ,ఒక ఏ.పీ.జే .అబ్దుల్ కలాం,ఎం. ఎస్ స్వామినాథం లాంటి గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు ఈ పాఠశాల నుంచి తయారవుతారని దీనికోసం ప్రతి విద్యార్థి తన సమయాన్ని కేటాయిస్తూ విద్యాబోధన కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ గంగుల నాగరాజు సైన్స్ ఉపాధ్యాయులు విజయ భాస్కర్, రాజేశ్వరి, ఈశ్వరి, చినరంగమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మామిడి చెట్లు నరికివేత





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28:**
బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవలాపురం గ్రామంలో ఫుల్గారి నాగేశ్వర్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన మామిడి చెట్లు నరికివేతకు గురయ్యాయి. తనకు సంబంధించిన 21 సెంట్ల స్థలంలో 21 మామిడి చెట్లను నాటడం జరిగిందని బాధితుడు నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలు వయసు కలిగిన ఈ మామిడి మొక్కలను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గొడ్డలితో నరికి వేశారని బాధితుడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ జగన్మోహన్ ఈ విషయంపై విచారణ జరపమని సంబంధిత ఏఎస్ఐని ఆదేశించిన మేరకు, శనివారం ఏఎస్ఐ భాష మరో కానిస్టేబుల్ తో కలిసి మామిడి చెట్లు నరికివేతకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయంపై పోలీసులు విచారణ జరుపుతూ ఉన్నారు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా: కల్లూరులో ఘనంగా పింఛన్ల పంపిణీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం కల్లూరు మండలంలో శనివారం ఘనంగా జరిగింది. మండలంలోని 41వ వార్డు పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో గల 79వ బూత్‌లో లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా వృద్ధులు, వికలాంగుల వద్దకు వెళ్లి పింఛన్ డబ్బులను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా



ఉంటుంది: కార్యక్రమంలో పార్వతమ్మ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న వారికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పెద్ద ఆసరాగా నిలుస్తోందని ఆమె అన్నారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు



రాఘవేంద్ర, సీనియర్ కార్యకర్త ఇమ్మనియేల్, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఖాదర్ వలి పాల్గొన్నారు. అలాగే బూత్ ఇన్‌ఛార్జీలు వెంకటేష్, బాలకృష్ణ తో పాటు స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పింఛన్ల పంపిణీ సజావుగా సాగేలా పర్యవేక్షించారు. లబ్ధిదారులు తమ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అవ్వాతాతల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా' స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కల్లూరు మండలం గోకులపాడులో పండుగలా పింఛన్ల పంపిణీ.**
**నిర్ణీత గడువు కంటే ఒకరోజు ముందే లబ్ధిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే.**
**పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
పేదల కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు మండలం గోకులపాడు గ్రామంలో నిర్వహించిన 'ఎన్టీఆర్-భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముంగిటకే పింఛన్.. పెరిగిన ఆత్మగౌరవం! సాధారణంగా ఒకటో తేదీన అందజేసే పింఛన్లను, లబ్ధిదారుల సౌకర్యార్థం ఒకరోజు ముందే పంపిణీ చేయడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారితో



ఆప్యాయంగా మాట్లాడి పింఛన్ నగదును అందజేశారు. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా.. అవ్వాతాతలు, వికలాంగులు ఎండలో ఇబ్బంది పడకుండా, కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి గౌరవాన్ని పెంచుతూ ఇంటి వద్దకే పింఛన్లను చేరవేస్తున్నాం" అని ఆమె పేర్కొన్నారు. తరలివచ్చిన నేతలు - అధికారులు: ఈ కార్యక్రమంలో అధికార యంత్రాంగం మరియు కూటమి పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: అధికారులు: ఎంపిడిఓ నాగ శేషాచల రెడ్డి, ఏపీ డైరెక్టర్లు రామాంజనేయులు,



రామ గిడ్డయ్య, సోమ శేఖర్ రెడ్డి. ప్రజా ప్రతినిధులు & నాయకులు: గోకులపాడు నాయకులు మహేశ్వర రెడ్డి, తడకనపల్లి సర్పంచ్ సహారాబి, పర్ల ఎంపీటీసీ మేకల శేషన్న, పెద్దపాడు లోకేశ్వర రెడ్డి, సల్కాపురం దేవేందర్ రెడ్డి, నెర్వాడ జాఫర్. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని పింఛన్ల పంపిణీని విజయవంతం చేశారు. తమ ఇంటి వద్దకే వచ్చి ఎమ్మెల్యే స్వయంగా పింఛన్ అందించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'.. అర్జీల స్థితిగతుల కోసం 1100 కు కాల్ చేయండి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వెల్లడి**
**-కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల, డివిజనల్ కార్యాలయాల్లో వినతుల స్వీకరణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మార్చి 2వ తేదీ (సోమవారం) జిల్లావ్యాప్తంగా 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణ: సోమవారం ఉదయం కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని సునయన ఆడిటోరియంలో జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలపై వినతులను సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మరియు మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని ఆమె వివరించారు. అర్జీల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ: అర్జీదారులు సమర్పించిన దరఖాస్తుల స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ తెలిపారు. కాల్ సెంటర్: దరఖాస్తు పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు. ఆన్‌లైన్ నమోదు: ప్రజలు నేరుగా వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ



సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి





**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి( ఫిబ్రవరి 28):--**

బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఒకటవ తారీకు ఆదివారం సెలవు దినం కావడంతో, ఒక్క రోజు ముందుగానే రాష్ట్రమంతటా పండగ వాతావరణంలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం మండలంలోని ఎంబాయ్ గ్రామం నందు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు.ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండ,అని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

# లక్ష్యం 45 లక్షల మొక్కలు.. పచ్చదనంతో కళకళలాడాలి

-పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా భారీ ప్లాంటేషన్: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

-2026-27 ఆర్థిక సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



జిల్లాలో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వేదికగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే మొక్కల పెంపకం కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో ఆమె సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. భారీ లక్ష్యం.. పక్కా ప్రణాళిక: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా 45 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి ఈ ప్రక్రియను సిద్ధం చేయాలని, ఇందుకోసం ప్రభుత్వంలోని అన్ని కీలక శాఖలకు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించినట్లు వివరించారు. ముఖ్యంగా నేషనల్ హైవేస్, శాఖల ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల వెంబడి పచ్చదనం వెల్లివిరియాలని ఆమె సూచించారు. శాఖల వారీగా బాధ్యతలు: ఈ బృహత్తర కార్యక్రమంలో కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా అధికారులు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యాశాఖ: స్కూల్ మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రాంగణాల్లో మొక్కల పెంపకం. మౌలిక సదుపాయాలు: ఇండస్ట్రీస్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, నేషనల్ హైవేస్ పరిధిలో ఖాళీ స్థలాల గుర్తింపు. సాంకేతిక సహకారం: హార్టికల్చర్ మరియు ఫారెస్ట్ శాఖలు నాణ్యమైన మొక్కలను సరఫరా చేయడంతో పాటు పర్యవేక్షించాలి. ముందస్తు చర్యలు తప్పనిసరి: ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఇప్పుడే స్థలాలను గుర్తించి, గుంతలు తీయడం వంటి పనులను ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఎఫ్ఓ శ్యామల, డ్వామా పిడి మాధవి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం









సుస్థిర అభివృద్ధి కోసం శాస్త్రం మరియు సాంకేతికతలో ఆవిష్కరణలు

విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనలు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 (పల్లె వెలుగు):

నంద్యాలకు చెందిన సంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ "సుస్థిర అభివృద్ధి కోసం శాస్త్రం మరియు సాంకేతికతలో ఆవిష్కరణలు" గా నిర్వహించబడింది. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ పలు ఆవిష్కరణాత్మక నమూనాలు, ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు, నమూనా ఎగ్జిబిషన్, పరిశోధనా పత్రాల సమర్పణ కార్యక్రమాల్లో వివిధ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు మరియు యంత్ర అభ్యాసం (ఏఐఎంఎల్), ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ (సీఎస్ఈ), డేటా సైన్స్ విభాగాల విద్యార్థులు సుస్థిర అభివృద్ధికి తోడ్పడే ప్రాజెక్టులను ప్రదర్శించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. భారత ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ "రమన్ ప్రభావం" ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ బి. శేషయ్య (మౌలిక శాస్త్రాల విభాగాధిపతి) వ్యవహరించగా, ఈవెంట్ సమన్వయకర్తలుగా డాక్టర్ ఎస్. అల్లాహుద్దీన్ (భౌతిక శాస్త్ర విభాగం), డాక్టర్ ఎస్. జీలాని బాషా (రసాయన శాస్త్ర విభాగం) సేవలందించారు. అదనంగా నిర్వహణ కమిటీలో..డాక్టర్ బి. హారిత ,ఆర్. రమాదేవి ,డాక్టర్ ఎం. రవి శంకర్ రెడ్డి ,లిఖిత సహకరించారు. విభాగాధిపతులు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి శాస్త్ర పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కళాశాలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వేదికగా నిలిచి విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం సృజనాత్మకతను అభివృద్ధి చేయడమే లక్ష్యం

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 (పల్లె వెలుగు ):





నంద్యాల జిల్లాలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ వేస్ట్ టు బెస్ట్ ట్రాన్స్‌ఫార్మింగ్ వేస్ట్ ఇన్‌టు వండర్స్" అనే సృజనాత్మక పోటీ ఘనంగా నిర్వహించబడింది. కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా డా. కె. నీరజా రాణి మరియు డా. ఎన్. రామా దేవి వ్యవహరించారు. కార్యక్రమ సమన్వయకర్తగా మిసెస్ వి. నాగమణి బాధ్యతలు నిర్వహించగా, స్టూడెంట్ చైర్ పి. స్వేత సహకారం అందించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన వినూత్న ప్రాజెక్టులు, ఉపయోగకరమైన వస్తువులు మరియు కళాకృతులను ప్రదర్శించారు. ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించిన న్యాయనిర్ణేతలు సృజనాత్మకత, వినూత్నత, ఉపయోగకరత మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలను ఆధారంగా తీసుకుని మొదటి మరియు రెండవ బహుమతులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కాకుండా, విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేయడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీ ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చే దిశగా విద్యార్థులకు ప్రేరణనిచ్చి, భవిష్యత్తులో స్టార్ట్-అప్ అవకాశాలకు మార్గం సుగమం చేసింది.

# మాయమాటలతో రైతుల భూములు సోలార్ కంపెనీకి అప్పగింపు
# ప్రశ్నించిన రైతులపై బైండోవర్ కేసులు"

పోరుమామిళ్ల. ఫిబ్రవరి 28( పల్లె వెలుగు)

పోరుమామిళ్ల రెవెన్యూ పరిధిలో మొత్తం 676.180 ఎకరాల భూమి ఉండగా, అందులో 50 ఎకరాలను మెగా సోలార్ కంపెనీకి అప్పగించినట్లు బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ఈ భూముల్లో గత కొన్నేళ్లుగా పలువురు రైతులు సాగు చేస్తూ, మామిడి చెట్లు తదితర పంటలు వేసుకొని జీవనాధారంగా ఆధారపడుతున్నారు. ఈ భూముల్లో సాగు చేస్తున్న వారిలో బొజ్జ సుబ్బరాయుడు, మునెయ్య తదితరులు ఉన్నారు. భూముల వ్యవహారంపై ఎమ్మార్వోను కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నామని వారు చెబుతున్నారు. "మీ పొలాలకు ఎలాంటి హాని జరగదు, మీకు అన్యాయం జరగదు" అని ఎమ్మార్వో హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు. అయితే, తమకు తెలియకుండానే భూములను సోలార్ కంపెనీకి అప్పగించారని, అనంతరం కంపెనీ ప్రతినిధులు పొలాల్లోకి దిగి తాము వేసిన పంటలను తొలగించేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తున్నారు.



దీనిని అడ్డుకున్నందుకు తమపై దౌర్జన్యంగా, అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేయించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పొలాలు పోవని హామీ ఇచ్చిన ఎమ్మార్వో ఇప్పుడు మా మీదే కేసులు కట్టడం తీవ్ర అన్యాయం. ఈ కేసుల వల్ల మా భూములు కూడా పోతాయేమోనన్న భయంతో జీవిస్తున్నాం" అని రైతులు వాపోతున్నారు. తమపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించాలని, తాము సాగు చేస్తున్న భూములు తమకే ఉండేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. భూముల్లో స్వేచ్ఛగా సాగు చేసుకునే హక్కు కల్పించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

# ప్రార్థనలకంటే ముందుకు వచ్చిన చేతులుడ పసిపాప ప్రాణానికి అండగా నిలిచిన కోనేటి మునికృష్ణ

కాశి నాయన.ఫిబ్రవరి 27( పల్లె వెలుగు)



"ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న" అనే మాటను అక్షరాలా నిజం చేశాడు కోనేటి మునికృష్ణ. మాటల్లో కాదుడ చేతల్లో చూపించాడు మానవత్వం అంటే ఏమిటి అనేది కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం కొండరాజుపల్లె గ్రామానికి చెందిన కోనేటి మునికృష్ణ అనే యువత 11 నెలల పసిపాప పునర్విక తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వెంటనే అతని గుండె కలిచివేసింది. "ఆ చిన్నారి ప్రాణం నిలవాలిడ మన చేతుల్లో ఏదైనా చేయాలి" అనే ఆలోచనతో ముందడుగు వేసాడు. తన స్నేహితులతో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాల్లో తిరుగుతూ..ఇంటింటా తిరిగి చిన్నచిన్న విరాళాలే అయినా సరే "పాపకు ఉపయోగపడాలి" అనే ఆశయంతో విరాళాలు సేకరించాడు.ఆ ప్రయత్నం ఫలితంగారూ.52274 విరాళం సమకూరింది.శుక్రవారం రోజున ఆ మొత్తాన్ని పసిపాప తండ్రి సురేష్‌కు కర్నూలులో అందజేయడం ద్వారాడమునికృష్ణ తన పేరు కన్నా మానవత్వాన్ని పెద్దదిగా నిలిపాడు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ "మునికృష్ణ ఒక్క వ్యక్తి కాదుడ ఒక ఉద్యమం.ఒకరి బాధను తన బాధగా భావించిన నిజమైన యువ నాయకుడు" అన్నారు.పదవులు లేకపోయినా ప్రచారం ఆశించకుండా ప్రాణాలు కాపాడాలనే తపనతో ముందుకు వచ్చిన మునికృష్ణకు, అతని మిత్రబృందానికి గ్రామమంతా అభినందనలు తెలిపింది. పునర్విక లాంటి ఎందరో చిన్నారులకు మునికృష్ణ లాంటి యువకులే దేవుళ్లు. ఇలాంటి మనుషులే సమాజానికి నిజమైన వెలుగు ఇలాంటి చేతులే ప్రార్థనల కంటే గొప్పవి..

# మెడికల్, ఫార్మా మాఫియా దోపిడీని అరికట్టండి -సీపీఐ

జిల్లాలో ఔషధాల పేరుతో నకిలీ మందులు అమ్ముతున్న మెడికల్ షాపులపై దాడులు జరపాలి.సిపిఐ



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లాలో మెడికల్, ఫార్మా మాఫియా సాగిస్తున్న అక్రమాలను అరికట్టాలని. ఔషధాల పేరుతో నకిలీ మందుల అమ్ముతున్న మెడికల్ షాపులపై దాడులు నిర్వహిం చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి మేరకు శనివారం జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,గారికి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలోని అధికారులను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బావా ఫక్రుద్దీన్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు తుపాకుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, మెడికల్ రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని, సామాన్య ప్రజల సంపాదనలో అధికభాగం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకు అవినీతి తాండవిస్తోందని, ప్రైవేట్ ఆసుపత్రులు మందులు, పరీక్షల పేరుతో రోగులను నిలువు దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, వారికి వత్తాసు పలకడం దారుణమని మండిపడ్డారు. ముఖ్యంగా మెడికల్ షాపులు, ఏజెన్సీల నుంచి అధికారులు నెలవారీగా భారీగా వసూలు చేస్తున్నారని, దీనివల్ల నకిలీ, నాణ్యత లేని మందుల తనిఖీలు నిలిచిపోయాయని వారు ఆరోపించారు. అర్హత కలిగిన ఫార్మసిస్టులు లేకుండా ఫార్మసీలు నడపడం, రద్దు అయిన సర్టిఫికెట్లపై లైసెన్సులు జారీ చేయడం, ఒకే ప్రాంగణంలో ద్వంద్వ రిటైల్ & హోల్సేల్ లైసెన్సుల వంటి అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఎంఆర్పి కంటే 3-4 రెట్లు అధిక ధరలకు మందులు విక్రయిస్తూ, రోగులకు అనవసరమైన పరీక్షలను బలవంతంగా రుద్దుతున్నాయని వారు ఆరోపించారు. ఫార్మ్-డి వైద్యుల వంటి క్లినికల్ ఫార్మసిస్ట్‌ల సేవలను వినియోగించుకుంటే మందుల వాడకంలో హేతుబద్ధత ఉంటుందని, కానీ మాఫియాను రక్షించే రాజకీయ శక్తులు వారిని అడ్డుకుంటున్నాయని విమర్శించారు. విద్య, వైద్య మందులు విక్రయిస్తూ, రోగులకు అనవసరమైన పరీక్షలను బలవంతంగా రుద్దుతున్నాయని వారు ఆరోపించారు. ఫార్మ్-డి వైద్యుల వంటి క్లినికల్ ఫార్మసిస్ట్‌ల సేవలను రంగాలను ప్రభుత్వమే బాధ్యతగా నిర్వహించి, నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

# నంద్యాల ఐఎంఏ, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు.






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

సదస్సులో ప్రసంగించిన కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు. మెదడు,వెన్నెముక శస్త్ర చికిత్సలో ఆధునిక విధానాల పై ప్రసంగించిన న్యూరోసర్జన్ డాక్టర్ సుమంత్ కుమార్. ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్సలో వినూత్న మార్పుల పై ప్రసంగించిన పల్మనాలజీ వైద్యులు డాక్టర్ యశోవర్ధన్, డాక్టర్ చిరంజీవి రెడ్డి. భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి సహకారంతో స్థానిక మధుమణి సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు. కర్నూలు కిమ్స్ ఆసుపత్రి న్యూరో సర్జరీ వైద్యనిపుణులు డాక్టర్ సుమంత్ కుమార్ మెదడు, వెన్నెముక శస్త్ర చికిత్సలలో నూతన విధానాలపై ప్రసంగించగా, ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్సలో వినూత్న మార్పులపై కర్నూలు కిమ్స్ ఆసుపత్రి పల్మనాలజీ వైద్యులు డాక్టర్ యశోవర్ధన్, డాక్టర్ చిరంజీవి రెడ్డి మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరపున జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల ఐ ఎం ఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి , అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘోర ప్రమాదం.. బాణసంచా కేంద్రంలో పేలుడు.. ఆరుగురు మృతి



**పల్లె వెలుగు కాకినాడ.**

వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో భారీ పేలుడు, ఆరుగురు మృతి చంద్రగా పలువురికి గాయాలు అయ్యాయి. కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో సురక్షితతా నిబంధనలు పాటించకపోవడం కారణంగానే ఈ పేలుళ్లు జరిగాయని పలువురు వాపోతున్నారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో ఘోర ప్రమాదం జరగడంతో వేట్లపాలెం గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించడంతో ఆరుగురు మరణించినట్లు సమాచారం. పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. టపాసులు పేలుస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిశమన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మందుగుండు సామగ్రి తయారీ సమయంలో అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో బాణసంచా పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. వేట్లపాలెం ప్రాంతంలో ఏటా రూ.60 కోట్లకు పైగా మందుగుండు తయారవుతుందని సమాచారం. అయితే సురక్షితతా నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో కూడా ఇదే మండలంలో బాణసంచా దుకాణం పేలుడులో మరణాలు సంభవించాయి. ప్రస్తుత ఘటనలో మృతుల్లో కొందరు స్థానికులే ఉన్నారు.

# శ్రీ చెన్న సోమేశ్వర స్వామిరథోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై

**సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 28**



సి.బేలగల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వేను గోపాల్ రాజు సిబ్బందితో పాటు గ్రామ పెద్దలతో కలిసి చెన్నసోమేశ్వర స్వామి ఆలయం, పోలకల్ గ్రామం లో రాబోయే సోమవారం జరగనున్న రథోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో సమావేశమై, ట్రాఫిక్ మళ్లింపులు,వాహనాల పార్కింగ్ స్థలాలు,భక్తుల కోసం క్యూలైన్ (లైన్) ఏర్పాటు,రద్దీ నియంత్రణ మరియు భద్రతా చర్యలపై చర్చించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జరిగేలా పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతుందని ఎస్.ఐ.తెలిపారు.

# నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా అకాడెమిక్ ఎక్స్‌పో







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 (పల్లె వెలుగు ):**

నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అకాడెమిక్ ఎక్స్‌పో 2026 కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా మరియు వైభవంగా నిర్వహించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వినూత్న ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.విద్యార్థులు తమ ప్రదర్శనల గురించి స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో వివరణ ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది. వారి ప్రతిభ, జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఈ ఎక్స్‌పోలో స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. ఎ. సురేఖ ఎండి (మైక్రో), ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, డా. ఎ. అరుణ కుమారి , ఎంబీబీఎస్ డీజీవో ఫేజ్ చైర్మన్, నెరవాటి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ విద్యార్థుల ప్రతిభను ఎంతో ప్రశంసించి, ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.పాఠశాల చైర్మన్ ఆనంద్ గుప్తా , కరస్పాండెంట్ రోహిత్ , ప్రిన్సిపాల్ మొమిన్ ఫరాయతుల్లా కూడా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. అందరి సమిష్టి కృషి, ఐకమత్యం వల్లే ఇలాంటి విజయవంతమైన కార్యక్రమం సాధ్యమైందని తెలిపారు.ఈ అకాడెమిక్ ఎక్స్‌పో పాఠశాల ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని మరోసారి నిరూపించింది.

# మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 (పల్లె వెలుగు ):**

నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హలీమా పర్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విద్యాశాఖ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి , జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వజ్రాల శ్రీకాంత్ రెడ్డి , రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై సర్ సివి రామన్ చిత్రపటానికి, శాస్త్రవేత్తల పూలమాలలు వేసి నివాళులర్పించి మాస్టర్ విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శాస్త్రవేత్త సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ఫిబ్రవరి 28న కనుగొనడం జరిగిందని



అప్పటినుండి జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28న నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.అలాగే శాస్త్రవేత్తలను మహనీయులను పిల్లలకు గుర్తు చేయడము చాలా మంచి పరిణామమని శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు స్ఫూర్తి పొంది దేశానికి ఉపయోగపడే గొప్ప శాస్త్రవేత్తలుగా



ఎదిగే అవకాశం ఉందన్నారు.పలు అంశాలపై మాస్టర్ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిల్టన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్-విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు

**ఆదోని రూరల్ పల్లె వెలుగు**

పట్టణంలోని మిల్టన్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు డి. మోహన్ రావు, వెంకటేష్, మరియు నాగరాజ్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. సందర్శకులను కట్టిపడేసిన ఆవిష్కరణలు: ఈ ప్రదర్శనలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నిత్య జీవితంలో ఉపయోగపడే సరికొత్త ప్రయోగాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యంగా ఈ క్రింది ప్రాజెక్టులు హైలైట్‌గా నిలిచాయి. పెడల్ లేని సైకిల్: ఏమాత్రం శ్రమ లేకుండా, పెడల్ తొక్కాల్సిన అవసరం లేకుండానే ముందుకు వెళ్లే సైకిల్‌ను విద్యార్థులు రూపొందించారు. ఇది సందర్శకులందరి దృష్టిని ఆకర్షించింది. సర్వింగ్ రోబోట్: సాంకేతికతపై



తమకున్న పట్టును నిరూపిస్తూ విద్యార్థులు ఒక అద్భుతమైన రోబోట్‌ను తయారు చేశారు. ఇది ఎవరి సహాయం లేకుండా స్వయంగా కదులుతూ అతిథులకు కూల్ డ్రింక్స్ మరియు ఇతర వస్తువులను సరఫరా చేస్తూ అందరినీ అబ్బురపరిచింది. క్యాపిటల్ డిటెక్టర్ వరల్డ్ మ్యాప్‌పై ఒక దేశాన్ని ఎంచుకోగానే, దానికి సంబంధించిన రాజధానిని టెక్నాలజీ సాయంతో గుర్తించే ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల మేధస్సుకు నిదర్శనంగా నిలిచింది. ఎలక్ట్రిక్ సైకిల్: పర్యావరణ హితాన్ని



కాపాడే ఉద్దేశంతో విద్యార్థులు తయారు చేసిన ఎలక్ట్రిక్ సైకిల్ భవిష్యత్తు రవాణా అవసరాలకు ఆదర్శంగా నిలిచింది. ప్రముఖుల ప్రశంసలు: ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే ఇలాంటి వినూత్న ప్రయోగాలు చేయడం గర్వకారణమని, వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

# 676 సర్వే నెంబర్‌లో ఎస్సీ రైతుల సాగుభూములపై దాడి ప్రశ్నిస్తే కేసులు, బైండోవర్‌తో భయభ్రాంతులు

**పోరుమామిళ్ల.ఫిబ్రవరి 28 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల మండలం చెర్లోపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 676 సర్వే నెంబర్‌లో మొత్తం 183 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో కొంత భాగాన్ని గత కొన్నేళ్లుగా బీసీ, ఎస్టీ, ఎస్సీ దళిత రైతులు గుర్తింపుతో సాగు చేసుకుంటున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు స్వయంగా పొలానికి వచ్చి హద్దులు చూపించి సాగు చేసుకోవాలని సూచించగా, సాగుచేసుకుంటున్న రైతుల పేర్లను అసైన్మెంట్ కమిటీకి ప్రతిపాదనగా పంపారు. అసైన్మెంట్ కమిటీ అధికారులు పూర్తి అప్రూవల్ ఇచ్చి కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు రైతులు వెల్లడిస్తున్నారు. అయితే తాజాగా పోరుమామిళ్ల మండల తహసిల్దార్ వ్యవహారం దళిత రైతుల జీవితాలను చిదిమేసేలా మారిందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎస్సీ రైతులు సాగు చేస్తున్న భూములు ఆన్‌లైన్ రికార్డుల్లో ఉన్నప్పటికీ, వారికి ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా మెగా సోలార్ కంపెనీని పొలంలోకి దింపడం చట్ట విరుద్ధమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోలార్ కంపెనీ వారు యంత్రాలతో పొలాన్ని చదును చేస్తుండగా, తమ జీవనాధారమైన భూమిని కాపాడుకునేందుకు రైతులు ప్రశ్నించగా, “మీకు ఇక్కడ పట్టాలు లేవుడ ఎక్కువ మాట్లాడితే కేసులు పెడతాం” అంటూ బెదిరింపులకు దిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతటితో ఆగకుండా, నిజంగా ప్రశ్నించిన రైతులపై బైండోవర్ కేసులు నమోదు చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా దళిత సంఘాలు మండిపడుతున్నాయి.ఈ ఘటనపై రైతుల తరఫున సీనియర్ దళిత నాయకుడు ముత్యాల చెన్నరాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.“ఇది భూముల కబ్జా మాత్రమే కాదుడ దళితుల కడుపుపై కొట్టే కుట్ర. ప్రభుత్వమే గుర్తించిన సాగుభూములను సోలార్ కంపెనీలకు అప్పగించడం అన్యాయం. ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టడం రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కడం” అని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మెగా సోలార్ కంపెనీని అక్కడి నుంచి తక్షణమే తొలగించాలని, దళిత రైతుల సాగుభూములను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా, రైతులపై పెట్టిన బైండోవర్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు



స్పందించకపోతే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కింద సోలార్ కంపెనీతో పాటు బాధ్యులపై కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రైతుల తరఫున హెచ్చరించారు.“దళితుల భూములు దోచుకునే ప్రయత్నం చేస్తే ఉద్యమం తప్పదు. ఇది పోరుమామిళ్ల సమస్య కాదుడ దళిత రైతుల ఉనికి కోసం జరిగే పోరాటం” అని ముత్యాల చెన్నరాయుడు స్పష్టం చేశారు.ఈ ఘటనతో చెర్లోపల్లి పరిధిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, దళిత రైతులు మరియు సంఘాల నాయకులు న్యాయం చేయాలంటూ ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

# ఉగాది ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

**భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**






నంద్యాల జిల్లాలోని శ్రీశైలం నందు మార్చి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారని తెలిపారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో రద్దీ ఉండే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ నుంచి పాదయాత్ర భక్తులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు. త్రాగునీరు వైద్య సదుపాయాలు భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు రోజుకు 4 నుంచి 5 లక్షల నీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. మార్చి 8వ తేదీ నుంచి ప్రధాన ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, పాదయాత్ర మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రొటేషన్ పద్ధతిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్ కలర్ డస్ట్‌బిన్లలో సేకరించి తక్షణం నిర్వహించాలని సూచించారు. పారిశుద్ధ్యం మౌలిక వసతులు ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్దిష్ట ప్రదేశాల్లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓను ఆదేశించారు. గాలివానలు వచ్చినా షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు దృఢంగా ఉండేలా ఆర్ అండ్ బి శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ – ట్రాఫిక్ నిర్వహణ. పార్కింగ్ ప్రదేశాల్లో తగినంత వెలుతురు, త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు వాహనాలు మొరాయించినపుడు తరలించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు మెకానిక్స్‌తో సహా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లింగాలగట్టు, పాతాళగంగా ప్రాంతాల్లో ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖకు సూచించారు. భక్తుల సౌకర్యం – భాషా సేవలు తెలుగు, కన్నడ భక్తుల కోసం 'మే ఐ హెల్ప్ యూ' డెస్క్‌లను పెంచాలని, ముఖ్యంగా కన్నడ భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా కన్నడలోనూ ప్రకటనలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.దర్శన ఏర్పాట్లు.. రోజుకు 8,000 నుంచి 10,000 మందికి స్లాట్ విధానంలో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో స్లాట్ రెండు గంటల పాటు ఉండగా, మొత్తం ఎనిమిది గంటలు స్లాట్ దర్శనం నిర్వహిస్తారు. మిగిలిన సమయంలో ఉచిత దర్శనం కొనసాగుతుంది. స్పర్శ దర్శనం ప్రారంభానికి గంటన్నర ముందే ఉచిత దర్శనం క్యూ లైన్లను ఖాళీ చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన సమయాల వివరాలు డిస్ప్లే బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ, విద్యుత్ భద్రత, టోల్ మినహాయింపు (మార్చి 1619 వరకు), పాతాళగంగా బోటు సేవలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల రద్దీని బట్టి 6వ తేదీ నుంచి వాలంటీర్లను నియమించే అంశంపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్ణాటక, అనంతపురం ప్రాంతాల నుంచి వాలంటీర్లను సమీకరించనున్నట్లు చెప్పారు. కన్నడ భాష తెలిసిన పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా నుంచి రప్పించేందుకు ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు అటవీ శాఖ డిడి విఘ్నేష్ అపూర్వ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వచ్చే పాదయాత్ర మార్గాల్లో ఫైర్ వాచర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు దేవస్థాన ఈఓ శ్రీనివాసులు ఉగాది ఉత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, డిఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి నిత్యవసర సరుకుల పంపిణీ

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల పట్టణంలోని రాయల్ కాంపౌండ్ నందు సావిత్రమ్మ అనే నిరుపేద దివ్యాంగురాలు కుటుంబ పోషణ ఇబ్బంది ఉండడంతో డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ బ్లడ్ అచ్చు కి దృష్టికి తీసుకుని పోవడంతో ఆయన స్పందించి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం సందర్భంగా డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ & నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆమెకు మూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులను దివ్యాంగురాలు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ అచ్చు మాట్లాడుతూ.. దివ్యాంగులకు నంద్యాల బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆపదలో బ్లడ్ అవసరమైతే వారికి, బ్లడ్ టెస్ట్ లు కూడా తామే భరించి ఉచితంగా బ్లడ్ అందిస్తామని, అలాగే నిరుపేద దివ్యాంగులకు నిత్యవసరకులతో పాటు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిచి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ.. నంద్యాల బ్లడ్ బ్యాంకు ఇన్చార్జ్ అచ్చు గతంలో కూడా కొంతమంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా కొంతమందికి ట్రై సైకిళ్లు కూడా ఇచ్చారని దివ్యాంగులకు సహాయ సహకారాలు అందిస్తున్న బ్లడ్ అచ్చు కి అభినందించారు. తమ సంస్థ చేస్తున్న దివ్యాంగుల సేవా కార్యక్రమాలను చూసి దాతలు మా మీద నమ్మకంతో దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించుటకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బ్లడ్ బ్యాంకు సభ్యులు అన్నపురెడ్డి, ప్రవీణ్,మనోహర్,శివ,పవన్, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు ఖాదర్ బి, ప్రమీల, జైన బి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి మూలస్తంభం జర్నలిస్టులు: అవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహిమాన్

**పల్లె వెలుగు -ప్యాపిలి**



దేశ రాజకీయ వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారు ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం వంటివారని డోన్ నియోజకవర్గ అవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహిమాన్ పేర్కొన్నారు. శనివారం కొండపేటలోని అవాజ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వరకే జర్నలిస్టుల అవసరమా? రాజకీయ నాయకులు తమ ప్రచారాలు, సభలు, హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జర్నలిస్టులపైనే ఆధారపడుతుంటారని రహిమాన్ గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చే ప్రాధాన్యత, అధికారం దక్కాక కనిపించకపోవడం విచారకరమన్నారు. "ఒక నాయకుడికి ప్రజల్లో గుర్తింపు రావాలన్నా, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరాలన్నా మీడియా సహకారం తప్పనిసరి. కానీ, వారి వృత్తి భద్రత, ఆర్థిక స్థిరత్వంపై నాయకులు దృష్టి సారించడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ విలేకరుల దుస్థితిముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే జర్నలిస్టులు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, ఎటువంటి బీమా సౌకర్యం లేకుండా పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, పెన్షన్ వంటి కనీస సౌకర్యాలు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి కింది చర్యలు తీసుకోవాలని రహిమాన్ డిమాండ్ చేశారు.కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే పునరుద్ధరించాలి. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు 5 సెంట్ల స్థలం కేటాయించి, ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని జర్నలిస్టుల పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ఆరోగ్య భీమా, ప్రమాద భీమా వంటి రక్షణ చర్యలు చేపట్టాలి. "కలం అంటే కేవలం అక్షరం కాదు, అది ప్రజాస్వామ్య శక్తి. జర్నలిస్టులను కేవలం ప్రచార సాధనాలుగా చూడకుండా, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది" అని రహిమాన్ స్పష్టం చేశారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై మండలిలో ఘాటు విమర్శలు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంశంపై మండలి సమావేశంలో ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా నిలదీశారు వైసిపి ఎమ్మెల్సీలు ఇస్సాక్ బాషా,రామసుబ్బారెడ్డి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంశంపై ప్రభుత్వం వైఖరిని తీవ్రముగా వైసిపి ఎమ్మెల్సీ భాష రామ సుబ్బారెడ్డి నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలిలో జరిగిన చర్చ సందర్భంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని వైసిపి ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎప్పుడు పూర్తి చేస్తారు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, ఇరిగేషన్ మంత్రి పొంతనలేని, స్పష్టతలేని సమాధానాలు ఇచ్చారని మండిపడ్డారు.రాయలసీమ ఎడారిగా మారుతున్న పరిస్థితి కూటమి నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై మండలిలో ప్రశ్నించగా, దానిపై సరైన సమాధానం లేదు, రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులపై మాత్రం స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు వైఖరిపై తీవ్ర విమర్శలు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ద్రోహిగా నిలుస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి అయితే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంచిపేరు వస్తుందనే భయంతోనే అడ్డంకులు సృష్టిస్తున్నారా? అని ప్రశ్నించారు. రాయలసీమ రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, రేపు కడపలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి వియవంతం చేయాలని కోరారు. "రాయలసీమ అభివృద్ధి కోసం, రైతుల భవిష్యత్తు కోసం మనమంతా ఒకటిగా నిలబడాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతికపై అవగాహన కలిగి ఉండాలి ఎమ్మెల్యే

**సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 28**





విద్యార్థులకు శాస్త్రసాంకేతిక రంగాలపై అవగాహన ఉండాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు సి బెళగల్ మండలం లోని ముడుమాల గ్రామంలో పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఆయన టీడీపీ నాయకులు ఉపాధ్యాయులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి చూపటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి,అభినందించారు. 1930 లోనే కేవలం రెండు వందల రూపాయలు విలువచేసే పరికరాలతో "రామన్ ఎఫెక్ట్"ను కనుగొని ఆసియా ఖండంలోనే ఫిజిక్స్ విభాగంలో తొలి నోబెల్ సాధించి,భారతీయ మేధాశక్తిని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన'భారతరత్నం' సి.వి.రామన్.ఆయన రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నది ఫిబ్రవరి 28,1928. దీన్నిపురస్కరించుకుని 1987 నుంచి ప్రతి సంవత్సరం భారతప్రభుత్వం ఈ రోజుని జాతీయసైన్స్.దినోత్సవంగాప్రకటించి,దేశవ్యాప్తంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలతోఘనంగా వేడుకలు నిర్వహిస్తుంది అన్నారు విజ్ఞాన శాస్త్రాలను బోధించే అధ్యాపకులు వారి బాధ్యతలను విశాలమైన దృక్పథంతో చూడగలగాలి. కేవలం శాస్త్రంలోని సిద్ధాంతాలను, ప్రయోగాలను,ప్రక్రియలను బోధించడమే కాకుండా విద్యార్థులకు సామాజిక బాధ్యతలను నెరవేర్చి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా తయారు చేయాలి.సైన్స్, సాంకేతికత,సమాజాల మధ్య గల అవినాభావ సంబంధాల గురించి సంక్లిష్టంగా విద్యార్థుల ఆలోచించగలగాలి.విశాల ఆలోచనా విధానం,జాతీయ సమగ్రత, పర్యావరణ స్పృహ,ప్రజాస్వామ్య విలువలు పెంపొందిస్తూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరిని పరిశోధనలను ప్రోత్సహిస్తూ,ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు, మానవీయ విలువలను కూడా విద్యార్థుల్లో పెంపొందించే విద్యావిధానం నేడు మనందరికీ అవసరం.నిరంతర పరిశ్రమ స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్రాన్ని మథించి వేస్తాయన సి.వి.రామన్ స్ఫూర్తితో మరో అభినవ "రామన్ ఎఫెక్ట్" ప్రపంచానికి అందాలని కోరుకున్నామన్నారు.

# ఏ కోడూరులో పెన్షన్లను పంపిణీ చేసిన వడ్డు మధు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28:**



ఎన్టీఆర్ భరోసా కింద మంజూరైన పింఛన్లను శనివారం ఏ కోడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అండతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, వడ్డు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది దినేష్, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రవీంద్ర భారతి పాఠశాల ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు:



**గడివేముల మండలం:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్బంగా శ్రీ రవీంద్ర భారతి పాఠశాలలో యాజమాన్యంవారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులురాలు మంజుల మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి భను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహద పడతాయని పేర్కొన్నారు..జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు చేపట్టిన పలు ప్రదర్శన నమూనాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తిలకించారు. అడవుల సంరక్షణ, సేంద్రీయ వ్యవ సాయం, జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే నష్టాలు, పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు, లిఫ్ట్ ఇరిగేషన్, మానవుడి అవయవాల పనితీరు వంటి వివిధ రకాల ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం యాజమాన్యం వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ రంగంలో పోటీ పడుతూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, సీతారామ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు






**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28:** విద్యార్థులలో ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడుతాయని రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శనివారం బండి ఆత్మకూరులో సైన్స్ డే కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ఉపాధ్యాయునుల సమిష్టి ప్రోత్సాహంతో అద్భుతంగా సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిజ్జం మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో అంతర్లీనమైన ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.గత శాస్త్రవేత్తలను స్మరించుకున్నట్లుగా ఉంటుందని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్న జిజ్ఞాస పెరిగి శోధన విధానంతో పాటు, సాధన విధానం కూడా అలవడు తుందని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో టీం వర్క్,కమ్యూనికేషన్,స్కిల్స్ పెరిగి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని బిజ్జం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ జయప్రకాశ్ రెడ్డి,రోఖీయా బేగం, నారాయణరెడ్డి, సుధాకర్, మణిపాల్, నసిరూన్, శైలజ,శంషాద్, పెద్దయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు సైన్స్ డే సందర్భంగా రాఘవేంద్ర పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. బలమైన ఆహారం గురించి,జీర్ణ వ్యవస్థ గురించి,విటమిన్ల ప్రాధాన్యత,గుండె యొక్క ప్రాధాన్యత, మానవ విసర్జన వ్యవస్థ, నీటి శుద్ధీకరణ, జాతీయ ఉద్యానవనం,కప్ప జీవిత చక్రం జంతుకణం మొక్క యొక్క ప్రాముఖ్యత, కిరణజన్య సంయోగ క్రియ, ప్రక్రియ, నత్రజని,చక్రం, పంట ఉత్పత్తి నిర్వహణ తదితర వాటి గురించి విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు.

# దొర్నిపాడు జెడ్పి పాఠశాల కస్తూరిబా పాఠశాలల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం



**దొర్నిపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మి రెడ్డి నగర్ గ్రామంలో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో శనివారంసర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ గూర్చి విద్యార్థులకు హెచ్,ఎం చెన్నకేశ్వరి, ఎస్ ఓ జయమని లు వివరించారు. సైన్స్ నాగరికతను మార్చడంతో పాటు జీవన విధానంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చిందన్నారు, కస్తూరి బాలికల పాఠశాలలో ట్రైలర్స్ లేను కూడా నిర్వహించినట్లు ఎస్ ఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాలబాలికలు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల టౌన్ 14 వ వార్డు సుద్దుల పేట లో వార్డ్ ఇంచార్జ్ అడ్వకేట్ ఖలీల్ ఆధ్వర్యంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేపు మార్చి 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే అంటే ఈరోజు 28 ఫిబ్రవరి 2026 వ తేదీన నంద్యాల సుద్దులపేట లో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ , జైలాన్ , సుధాకర్ , అంకాలు , ఎంబిటీ బాబు , కామిని మల్లికార్జున , ఎబినేజర్ , నాగేశ్వరరావు , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), వేణు , బుగ్గ రాముడు , సాయిరాం , వాకా వర ప్రసాద్, వేద సాయి , ఉప్పరి సురేష్ , మాజీ కౌన్సిలర్ కృపాకర్, పసుపులేటి నారాయణ , ఆర్డీవో విశ్వనాథ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**రుద్రవరం.పల్లె వెలుగు :**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ రుద్రవరం లో పాఠశాల కరెస్పాండెంట్. జబ్బార్ , హెడ్మాస్టర్ ప్రసాద్ ఉపాధ్యాయులు సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరస్పాండెంట్,జబ్బార్ మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవితంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని ప్రతి విద్యార్థి కూడా సైన్సును బాగా అర్థం చేసుకొని నిజజీవితంలో ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు సైన్స్ పరిజ్ఞానాన్ని పొందాలని కొనియాడారు. హెడ్మాస్టర్ ప్రసాద్ మాట్లాడతూ సివి రామన్ గారు గొప్ప శాస్త్రవేత్త మరియు ఆసియా ఖండంలోనే మొట్టమొదటి నోబెల్ బహుమతి పొందినటువంటి గొప్ప వ్యక్తి అని మరియు భారతరత్న అవార్డు గ్రహీత ఇతని యొక్క ప్రయోగాల ద్వారా భారతదేశానికి మరియు ప్రపంచానికి ఎన్నో ఆవిష్కరణలు అందించి వైద్యరంగంలో మరియు ఇతర అన్ని రంగాల్లో సైన్స్ యొక్క ఆవిష్కరణను చేసి గొప్ప శాస్త్రవేత్తగా పేరు పొందడం జరిగిందని ప్రతి విద్యార్థి కూడా ఒక శాస్త్రవేత్తలాగా ఆలోచించి మీరు కూడా గొప్ప స్థాయికి చేరుకోవాలని , ప్రతి విద్యార్థి మంచి జ్ఞానంతో ముందుకు సాగి తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని మాట్లాడారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ఎక్స్పరిమెంట్లను అందరికీ చూపించి ఆ విద్యార్థులను



అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కైరుని సాబేగం, విజయలక్ష్మి, మహాలక్ష్మి, భాగ్యశ్రీ, షబానా, విజయ మాధవి, శ్రీవాణి, శ్రావణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే సంబరాలు

**రుద్రవరం.పల్లె వెలుగు :**

రుద్రవరం ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ బి. ప్రసాద్ రావడం జరిగింది, మరియు సైన్స్ ఫ్యాకల్టీ నజియా మున్నీసా బేగం, లలిత, సుప్రియ అగ్రికల్చర్,మరియు ఇతర ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించి తమ శాస్త్రీయ అవగాహనను చాటుకున్నారు. శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యత, శాస్త్రవేత్తల సేవలు, రోజువారీ జీవితంలో శాస్త్రం వినియోగం వంటి అంశాలపై



ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ వేడుకలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బి. ప్రసాద్, స్కూల్ చైర్మన్, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. శాస్త్ర సంబంధిత కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. అలాగే వివిధ పోటీల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి వచ్చి ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు చూసి చాలా ఆనందపడినారు.

# జిల్లాలోని అన్ని కోర్టులలో పోలీస్ అధికారులు విస్తృత తనిఖీలు







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

తెలుగు రాష్ట్రాలలో వివిధ కోర్టులకు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో భద్రతాపరంగా పోలీసు అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. కోర్టులలో ప్రజలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, అధికారులు,మీడియా వారు, కక్షిదారులు,నిందితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే ప్రదేశాలు కావడం వల్ల భద్రతా ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. కావున పోలీసు బలగాలు కోర్టు ప్రహరీ గోడలు, కోర్టు ప్రాంగణాలను మరియు అనుమానం ఉన్న ప్రదేశాలను అణువణువునా తనిఖీ చేయడం జరిగింది. కోర్టు ప్రవేశ నిష్క్రమణ ప్రాంతాలలో మరియు కోర్టు పరిసర ప్రాంతాలలో సి సి కెమెరాలను తనిఖీ చేయడంతో పాటు వాటి పర్యవేక్షణ పై అరా తీయడం జరిగింది. అనుమానాస్పద వస్తువులు కానీ ఆయుధాలు కానీ వ్యక్తులు కానీ లోపలికి రాకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు ఆర్ అండ్ బి అధికారులు కోర్టు భవనాల భద్రతపై తనిఖీలు నిర్వహించడంతో పాటు ఎలక్ట్రికల్ అధికారులు షార్ట్ సర్క్యూట్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. మరియు ఫైర్ శాఖకు సంబంధించి కోర్టులలో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పై తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో పాటు, కోర్టు వారు,మునిసిపల్, ఫైర్ ,ఎలక్ట్రికల్ ,ఆర్ అండ్ బి అధికారులు పాల్గొని తనిఖీలు నిర్వహించడం జరిగింది.

# మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి ఫరూక్. పురపాలక పాఠశాల విద్యార్థులకు భారీ బహుమతి ప్రకటన 585 మార్కులు సాధిస్తే 3 గ్రాముల బంగారు బహుమతి ప్రకటించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం నంద్యాల టేక్కేలోని పురపాలక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వసతులను, విద్యాబోధనను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల సందర్శనలో భాగంగా మంత్రి ఫరూక్ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, భోజనం విషయంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంత్రి ఫరూక్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు విద్యార్థులను పలకరించి, పరీక్షలకు సిద్ధమవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి 'ఆల్ ది బెస్ట్' తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని, పట్టుదలను పెంచేందుకు మంత్రి ఫరూక్ ఒక అద్భుతమైన ప్రకటన చేశానని తెలిపారు . "నంద్యాల నియోజకవర్గంలోని పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుతూ, 2026 పదవ తరగతి ఫలితాల్లో 585 మార్కులు సాధించిన విద్యార్థుల్లో ఒకరికి (మహిళా విద్యార్థినికి) 3 గ్రాముల బంగారాన్ని బహుమతిగా అందజేస్తాం." అని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రతిభ చాటాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతిని ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ , అడ్వకేట్ ఖలీల్, జైలాన్ , సుధాకర్ , అంకాలు , ఎంబిటీ బాబు , కామిని మల్లికార్జున , ఎబినేజర్ , నాగేశ్వరరావు , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), వేణు , బుగ్గ రాముడు , సాయిరాం , వాకా వర ప్రసాద్, వేద సాయి , ఉప్పరి సురేష్ , మాజీ కౌన్సిలర్ కృపాకర్, పసుపులేటి నారాయణ , ఆర్డీవో విశ్వనాథ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష కేంద్రాల ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించాలి





**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల.**

రైతులకు భూసార పరీక్ష కేంద్రాల ద్వారా అవసరమైన సేవలను సమర్థవంతంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న భూసార పరీక్ష కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూసార పరీక్షల ద్వారా నేలలో ఉన్న పోషకాల లోపాలను గుర్తించి, అవసరమైనంత మేరకే ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించకుండా ఉండటం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో 22 వేల మట్టి నమూనాలను సేకరించి వాటికి సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డులు (మట్టి ఆరోగ్య పరీక్ష కార్డులు) రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాల నుండి 20 వేల మట్టి నమూనాలను సేకరించి వారికి కూడా సాయిల్ హెల్త్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 14 వేల మట్టి నమూనాల పరీక్షలు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ, మార్చి నెలాఖరులోగా అన్ని నమూనాల పరీక్షలను పూర్తి చేయాలని భూసార పరీక్ష కేంద్ర సిబ్బందికి ఆదేశించారు. భూసార పరీక్ష కేంద్రానికి అవసరమైన మున్సిపల్ తాగునీటిని నిరంతరంగా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు, మట్టి నమూనాలు భద్రపరచేందుకు అదే భవనంలో ఉన్న రెండు గదులను కేటాయించాలని సిబ్బంది కోరగా, మార్కెట్ కమిటీ సెక్రటరీ మరియు చైర్మన్‌తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే, కేంద్రానికి అవసరమైన విద్యుత్ సదుపాయం, రసాయనాల నిల్వ కోసం అలమారాలు తదితర మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిపై తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఇంటి వద్దకే"ఎన్టీఆర్ భరోసా "పెన్షన్ల ఎమ్మెల్యే పంపిణీ

**సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 28**






రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పెన్షన్ల పథకంలో భాగంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సి.బెలగల్ మండలం ముడుమాల గ్రామంలో పర్యటించి స్వయంగా లబ్ధిదారులకు ఇంటి వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేసీ వారి కుటుంబ యోగక్షేమాలు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేబొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని మరింత మానవీయంగా ప్రజలకు చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యగా ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28వ తేదీనే పెన్షన్ను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ ప్రజాకేంద్రిత పాలనకు స్పష్టమైన నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పేద వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, నిరాశ్రయుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడి ఇంటి తలుపు తట్టేలా అధికారులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి ఏవో శ్రీనివాసులు మండల కన్వీనర్ చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ చిన్న తిమ్మప్ప పోల్ కల్ అమర్నాథ్ ఈరన్న గౌడ్ ముడుమాల జగదీశ్వర్ రెడ్డి ఆర్ పౌలు ఆర్ రాజు ఎం రాముడు మరియుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్చరీలో తెలంగాణ విజేతగా హన్సిక -రాష్ట్ర స్థాయిసీఎం కప్

**కోల్ సిటీ, ఫిబ్రవరి 28 :**

సీఎం కప్ రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీల్లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన హన్సిక రావు అనే ఇంజనీరింగ్ విద్యార్థిని విజేతగా నిలిచింది. అద్భుతమైన ప్రతిభతో బంగారు పతకం సాధించింది. ఆత్మవిశ్వాసంతో లక్ష్యం వైపు గురి పెడితే విజయం తప్పదని నిరూపించింది. ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో హన్సిక రావు పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొని ప్రత్యర్థులను ఓడించి రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచి జిల్లా క్రీడాకారులకు స్ఫూర్తి చాటింది. కాగా హన్సిక రావు ప్రస్తుతం బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అటు చదువు, ఇటు క్రీడల్లో అసాధారణ ప్రతిభను చాటుతుంది. అర్చరీ పోటీల్లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన హన్సిక రావు అనే ఇంజనీరింగ్ విద్యార్థిని విజేతగా నిలిచింది. అద్భుతమైన ప్రతిభతో బంగారు పతకం సాధించింది.



# శివసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**పల్లె వెలుగు -ప్యాపిలి**

స్థానిక ప్యాపిలి పట్టణంలోని శ్రీ శివసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆలా శ్రీదేవి మాట్లాడుతూ.. భారత రత్న, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ జీవిత విశేషాలను, సైన్స్ రంగంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో సైన్స్ యొక్క ఆవశ్యకత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు, ప్రయోగాలు మరియు ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రతిభతో శాస్త్రీయ విలువలను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిక, సంధ్య, కృష్ణవేణి, సంధ్యారాణి, హరిత, హరితకుమారి, శ్రీవిద్య, మనేశ్వరి, పద్మావతి, డి.కృష్ణవేణి, ఏ. రాజేష్ బాబు, కె. రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయవృత్తి ఎంతో ఉన్నత గౌరవ,ప్రదమైనది

**ఉపాధ్యాయుడు సుదర్శన్‌రెడ్డి సేవలను కొనియాడుతున్న డీఈఓ**




**దొర్నిపాడు ఫిబ్రవరి 28 పల్లె వెలుగు న్యూస్**

ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్ కల్పించేంది గురువే అందుకే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధమైనదని డీఈఓ జనార్ధన్ రెడ్డిఅన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లీషు)గా పనిచేస్తున్న వెంకట సుదర్శన్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సుదర్శన్ రెడ్డిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బదిలీలు, పదవీ విరమణలు సర్వ సాధరణం అన్నారు. కావున ఉన్న కాలంలో మనం ఎంత వరకు విద్యార్థులకు న్యాయం చేశామనేదే ముఖ్యమన్నారు. ఉపాధ్యాయుడు వెంకట సుదర్శన్ రెడ్డి చేసిన సేవల గూర్చి కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుడు వెంకట సుదర్శన్ రెడ్డి,సరస్వతీ దంపతుల ను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య, హెచ్ఎం చెన్నకేశ్వరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా స్నేహానికి నిలువెత్తు సాక్ష్యంగా పూర్వ విద్యార్థులు

**రుద్రవరం.పల్లె వెలుగు :**



రుద్రవరం కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాచినేనిపల్లెకు చెందిన తమ సహాధ్యాయి లక్ష్మి కుమారుడు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆపరేషన్ కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మిత్ర బృందం, వెంటనే స్పందించి తమ వంతుగా రూ. 20,500 నగదును అందజేశారు. రోజువారీ కూలీగా పనిచేసే లక్ష్మి భర్తకు అంత పెద్ద మొత్తంలో వైద్య ఖర్చులు భరించడం కష్టతరమైన తరుణంలో, ఈ పూర్వ విద్యార్థుల సమూహం అండగా నిలిచింది. ముఖ్యంగా గతంలో కేవలం అబ్బాయిలే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈసారి ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితో అమ్మాయిలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం విశేషం. గతంలో కూడా తమ బ్యాచ్‌కు చెందిన సుమారు 15 మంది మిత్రులకు వివిధ సందర్భాల్లో అండగా నిలిచిన ఈ విద్యార్థులు, ఆపదలో ఆదుకునేవాడే నిజమైన మిత్రుడని నిరూపిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ వలి, పూర్వ విద్యార్థులు పద్మజ, చౌడయ్య, నాగేంద్ర, పాములేటి, మస్తాన్, హుసేని, కాశీం, నరసింహ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయస్థాయి సైన్స్ డే



**పాణ్యం ఫిబ్రవరి 28 పల్లె వెలుగు :**

మండలంలోని వివిధ పాఠశాలలో ఘనంగా జాతీయస్థాయి సైన్స్ డే ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా బలపనూరు క్లస్టర్ పరిధిలోని మోడల్ ప్రైమరీ పాఠశాల కొండ జూటూరు నందు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులు వివిధ రకాలైనటువంటి ప్రయోగాలు సొంతంగా ఐదు రోజుల నుండి విద్యార్థిని విద్యార్థులు తయారు చేసుకుని ప్రదర్శించడం గ్రామస్తులను, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, మండల విద్యాశాఖ అధికారులను అభినందించే విధంగా ప్రయోగాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషం అభినందనీయం. ప్రాథమిక స్థాయి దశలోనే విద్యార్థులకు సైన్స్ పై అవగాహన పెంచిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించడం జరిగినది. అదేవిధంగా ప్రతి తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను సుబ్రహ్మణ్యం మండల విద్యాశాఖ అధికారి ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కోటయ్య,సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు దాసు, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం









**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 27 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ – చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఓవర్ స్పీడ్ చేసిన 1,536 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 1,388 మంది పై , ట్రిపుల్ రైడింగ్ 63 మంది పై, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన మంది 392 పై ఈ – చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 548 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 1,107 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని స్థానిక మాస్టర్ పబ్లిక్ స్కూల్ నందు ఘనముగా జాతీయ సైన్ ద్వితీయ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించి మాస్టర్ విద్యార్థులను విద్యాశాఖ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి , జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వజ్రాల శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. నడిగడ్డలోని మాస్టర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి హలీమా పర్ల తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విద్యాశాఖ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి , జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వజ్రాల శ్రీకాంత్ రెడ్డి , రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై సర్ సివి రామన్ చిత్రపటానికి, శాస్త్రవేత్తల పూలమాలలు వేసి నివాళులర్పించి మాస్టర్ విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శాస్త్రవేత్త సర్ సివి రామన్ గారు రామన్ ఎఫెక్ట్ ఫిబ్రవరి 28న కనుగొనడం జరిగిందని అప్పటినుండి జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28న నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అలాగే శాస్త్రవేత్తలను మహనీయులను పిల్లలకు గుర్తు చేయడము చాలా మంచి పరిణామమని శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు స్ఫూర్తి పొంది దేశానికి ఉపయోగపడే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందన్నారు. పలు అంశాలపై మాస్టర్ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డోన్ కొత్త బస్టాండ్‌లో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**పల్లె వెలుగు -డోన్**



డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌ను శనివారం స్థానిక శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న కనీస సౌకర్యాలు, మౌలిక వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా బస్టాండ్ ఆవరణలోని పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం, మరియు వాహనాల రాకపోకలను ఎమ్మెల్యే గారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.బస్టాండ్ పరిసరాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా టాయిలెట్స్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆదేశించారు. క్యాంటీన్‌లో ప్రయాణికులకు విక్రయించే ఆహారం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. "ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కోరిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రయాణికుల సేవే పరమావధిగా అధికారులు పని చేయాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.

# మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు





**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల.**



గడివేములలో మండలంలో టిడిపి నాయకులు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు శనివారం పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఒకరోజు ముందుగానే పించన్ దారులకు పింఛన్లు పంపిణీ చేయడం చంద్రబాబు నాయుడు కే సాధ్యమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీ లేదా అంతకు ముందుకు రోజు సెలవు వచ్చిందంటే ఒక రోజు ముందుగానే ఇంటి దగ్గరికి వచ్చి సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులు కార్యకర్తలు అవ్వ తాతలకు కొండంత అండగా అందిస్తున్న ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందుకోవడము వారి కళ్ళలో ఆనందంగా ఉండాలని ఉద్దేశంతోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వీరు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో తీసుకపోవడమే వీరి యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల టిడిపి,కూటమి నాయకులు ఉదయాన్నే అన్ని గ్రామాలలోని గ్రామ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొని పెన్షన్ విజయవంతంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు



**కేసముద్రం, ఫిబ్రవరి 28**

:కేసముద్రం మున్సిపల్ పరిధిలోని కేసముద్రం(వి) లోని అంగన్ వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ దుర్గ ఆద్వర్యంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం(వి) పరిధి కౌన్సిలర్ లు రావుల వినయ్, కనుకుల సుభద్ర, వేముల భారతి, మేకల శారద, వల్లందాస్ ఉమలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేసముద్రం విలేజ్ హైస్కూల్ హెచ్ఎం రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కుర్న హరినాథ్, అంగన్వాడీ టీచర్లు రజని, వసంత, నిర్మల, లలిత, నాగేంద్ర, ఆయాలు, ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద రోగులకు ఆర్థిక భరోసా : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ముఖ్యమంత్రి సహాయానిధి పేద రోగులకు ఆర్థిక భరోసానిస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. కర్నూలు నగరంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు అందజేశారు. నంద్యాల మండలం పొన్నాపురం గ్రామానికి చెందిన సింగవరం ఎల్లస్వామికి రూ. 1,05,343 లక్షలు,



నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన రామాంజనేయులుకు రూ. 51,778 వేలు, పగిద్యాల మండలం లక్ష్మా పురం గ్రామానికి చెందిన ఎల్. శివలక్ష్మమ్మ కు రూ. 58,000 వేలు, పాణ్యం మండలం నెరవాడ గ్రామానికి చెందిన జి. లక్ష్మిదేవికి రూ. 68,916 వేలు, బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవళాపురం గ్రామానికి చెందిన పి. వెంకటజోష్ణ కు రూ. 30,095 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న వారు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుమాను పల్లె సమీపంలోని నూతన పట్టాభిరామ దేవాలయం మహోత్సవం

**కొలిమిగుండ్ల విలేఖరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**

కొలిమిగుండ్ల మండలం కోరుమాను పల్లె గ్రామం సమీపంలోని లొక్కిగుండం వద్ద నూతనంగా నిర్మించిన పట్టాభిరామ స్వామి దేవాలయం నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. ఈ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మరియు ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం రోజు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడనుంది. శనివారం సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమం వైదిక మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగింది. పండితుల చేత శాస్త్రోక్త పూజలు నిర్వహించబడగా, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిభావంతో పాల్గొన్నారు. ఈ దేవాలయ నిర్మాణదాత మరియు ఆలయ ధర్మకర్తగా



ఓబులరెడ్డి బాలిరెడ్డి గారు విశేష కృషి చేశారు. గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించాలనే సంకల్పంతో ఆయన ఈ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాలను శుభ్రంగా అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక వసతులను కూడా కల్పించారు. ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా హోమాలు, పూర్ణాహుతి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు,నిర్వహించబడతాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, సమీప ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పట్టాభిరామ స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది. ఈ మహోత్సవం కోరుమాను పల్లె మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఒక ఆధ్యాత్మిక పండుగగా మారనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొండయ్య గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గంట శంకరయ్య, మల్లికార్జున రెడ్డి, చిన్న మాబుపీరా, మొదలగు వారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల రక్షణ సైబర్ నేరాలు, మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమాలు







**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళలు, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణ, రహదారి భద్రత మరియు పోలీస్ సేవల పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు అధికారులు విస్తృత స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు మరియు పట్టణాలు, గ్రామాలను సందర్శించి సీఐలు, ఎస్సైలు, జీఎంఎస్కేలు కలిసి వివిధ అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానంగా మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు , పోలీస్ సేవల గురించి సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 112 , డయల్ 100



, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ గురించి వివరించారు.

# ఆపరేషన్ వజ్ర ప్రహార్ చేపట్టిన కర్నూలు పోలీసులు







**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర డిజిపి చేపట్టిన ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో కర్నూలు పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నారు. కర్నూలు, ఆదోని , పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ల పరిధిలలోని ఆయా గ్రామాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఎమ్మిగనూరు సబ్ డివిజన్. పెద్ద కడుబూరు పియస్ పరిధిలోని జాలవాడి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కోసిగి సర్కిల్ సి.ఐ మంజునాథ్ , చంద్రబాబు , పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి , పోలీసు సిబ్బంది కలిసి పాల్గొన్నారు. ఈ తనిఖీలలో అనుమానిత ప్రాంతాలు, అనుమానిత వ్యక్తుల ఇళ్ళ లో సోదాలు , పంటపొలాల్లో గంజాయి , నాటుసారా తయారీ, మద్యం అక్రమ విక్రయాలు, గుట్కా నిల్వలు వంటి అంశాలపై సోదాలు నిర్వహించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ఆదోని సబ్ డివిజన్ .ఆదోని పోలీసులు వాల్మీకి నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. 10 లీటర్ల నాటు సారా, 12 మద్యం సీసాలు, నంబర్ ప్లేట్ లేని 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, నల్లప్ప, రామలింగమయ్య, చంద్రశేఖర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన జాతీయ సైన్స్ దోనోత్సవపు వేడుకలు







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణములోని స్థానిక పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో 28-02-2026 వ తేదీన అనగా శనివారం జాతీయ సైన్స్ దోనోత్సవంను ఘనంగా జరుపుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాలచైర్మన్ ఎం జి వి.రవీంద్రనాద్ , కరస్పాండెంట్ మాధవి లత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ స్మరణార్థం ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవమును జరుపుకోవడము జరిగిందని తెలిపారు. ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ప్రపంచ ప్రఖ్యాతి పొదింది విజ్ఞానం అనేది మన జీవితాన్ని సులభం చేస్తుందని చెప్పారు. కావున విద్యార్థులు శాస్త్రయ దృకృదాన్ని అభివృద్ధి చేసుకోవాలని చిన్నారులకు అర్ధమయ్యేలా తెలియజేశారు. పాఠశాలచిన్నారులు సైన్స్ కు సంబంధితమైన అనేక ప్రాజెక్ట్ లను తమ సృజనాత్మకతతో తయారుచేసి అందరికీ ఆకట్టుకొనేలా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొనడము జరిగినది.

# విద్యార్థులలో మూఢనమ్మకాలను తొలగించి తార్కిక ఆలోచనను పెంపొందించడమే సైన్స్ యొక్క ముఖ్య ఉద్దేశం

**ఎం.రామేశ్వరరావు పాఠశాల కరస్పాండెంట్.**



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



చాలా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కామేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారు. సైన్స్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యంగా విద్యార్థులలో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల అవగాహన మరియు తార్కిక ఆలోచనను పెంపొందించడం, సైన్స్ & టెక్నాలజీలో జరుగుతున్న కొత్త ఆవిష్కరణలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. పాఠశాల ఏ.వో. రాఘవేంద్రరావు మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా రికార్డు నెలకొల్పారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటి.? విదేశీయులు... పరిశోధనల కోసం ఇక్కడికి రావాలని సైన్స్ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సర్.సి.వి. రామన్. విజ్ఞాన శాస్త్రం మన దైనందిన జీవితాన్ని సులభతరం చేస్తుంది, మెరుగుపరుస్తుంది. సైన్స్ లో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేదించి ప్రపంచంలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార సర్ సివి రామన్ సైన్స్ అనేది భౌతిక ప్రపంచం ను విశ్వం ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకునే ఒక క్రమబద్ధమైన విధానం అని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ చూసి విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం రామేశ్వరరావు మరియు పాఠశాల ఏవో రాఘవేంద్రరావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జాతీయ సైన్స్ దినోత్సవం విజయవంతం చేశారు.

## ఆదివారం సైతం పన్నులు చెల్లించవచ్చు

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**

**నగరపాలకతో పాటు సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

సెలవు దినమైన ఆదివారం సైతం నగర ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లించవచ్చని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. శనివారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరో నెలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవు రోజుల్లో సైతం పన్నులు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మి నగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ఆన్‌లైన్ సేవా కేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అనధికార నిర్మాణాలను లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం, లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం ద్వారా అనధికార నిర్మాణాలను, అక్రమ లేఅవుట్లను ప్రజలు క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. శనివారం ఆయన జొహరపురంలో వివిధ ప్రాంతాల్లో అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను తనిఖీ చేశారు. నోటీసుల జారీపై ఆరా తీశారు. కొత్తగా జరుగుతున్న నిర్మాణాలు ప్లాన్‌కి ప్రకారం జరుగుతుందా? లేదా? అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ఇంస్పెక్టర్లు దివాకర్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**పల్లె వెలుగు -డోన్**

అంతర్జాతీయ టైలర్స్ డే (ప్రపంచ దర్జీల దినోత్సవం) సందర్భంగా డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం సందడి నెలకొంది. డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులైన శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి డోన్ టైలర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే పూలమాల వేసి, శాలువాతో సత్కరించి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, వృత్తి అభివృద్ధికి అవసరమైన ఆధునిక యంత్రాల సబ్సిడీ, మరియు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాల కల్పనపై ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి టైలర్‌కు అందేలా చూడాలని, అసోసియేషన్ భవన నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు.అసోసియేషన్ విన్నపాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో తమదైన శైలిలో గుర్తింపు పొందుతున్న టైలర్ల కష్టార్జితం అభినందనీయమని కొనియాడారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, టైలర్ల సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డోన్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ కార్యక్రమం







**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు చిన్న పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేకన్న ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్ర పటానికి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పూలమాల వేసి, సైన్స్ ఉపాధ్యాయులు ద్వారా సైన్స్ యొక్క ఉపయోగాలు సైన్స్ అనేది నిజ జీవితం లో ఈ మానవ సమాజానికి ఎలా ఉపయోగ పడుతుంది అలాగే ఈరోజు మన శాస్త్రవేత్తలు సైన్స్ లో ప్రపంచంలో ఎంతో ఉన్నతమైన స్థాయిలో చంద్రయాన్ 3ద్వారా మన శక్తిని ప్రపంచా నికి చాటి చెప్పడం జరిగింది అలాగే మీరు అంటే విద్యార్థులు కూడా భవిష్యత్ లో ఈ సైన్స్ ద్వారా శాస్త్రీయ జ్ఞానం అలవరచుకొని ముందుకు వెళ్లి శాస్త్రవేత్తలుగా రాణించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఎంతో ఉత్సహం తో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు అవి ఎంతో అవి ఎంతో విజ్ఞానదయాకంగా ఉన్నాయని కొనియాడారు ఈకార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు హనుమన్న, నారాయణమ్మ,శిరీష వాసవి,భాస్కర్,శ్రీధర్, శ్రీనివాసులు, రామకృష్ణ,కవిత, శ్రీనివాసులు, గీత, యశస్విని, అలాగే పెద్ద పెండెకల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇంత మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు అలాగే గ్రామ ప్రజలు వచ్చి సంతోషం వ్యక్తం చేసి జయప్రదం చేశారు.

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం

**అంగరంగవైభవంగా లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం**





**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు కర్నూలు జిల్లా కౌతాళం మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద గ్రామంలో వెలసిన లక్ష్మినరసింహ ఈరన్న స్వామి దేవాలయం పాలకమండలి బోర్డు చైర్మన్,గా ప్రమాణ స్వీకారం చేసిన టీజీ.పాండురంగ శెట్టి, పాలక మండల సభ్యులు, ఆదోని నియోజకవర్గం నుంచి ఎం.రంగస్వామి మరియు, ఆలూరు నియోజకవర్గం నుంచి జీకే.సుధాకర్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. ఆదోని నియోజకవర్గం నుంచి రాష్ట్ర టిడిపి బీసీ కురవ సాధికారిక కమిటీ డైరెక్టర్ చాగి మల్లికార్జున రెడ్డి, ఆదోని మండలం టిడిపి మండల అధ్యక్షులు కె శివప్ప, సకరే మారుతి రావు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు భారీఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి చాగి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా హిందూ మత హిందూ మతస్థుల మనోభావంతో దేవస్థానాలను దేవస్థానం భూములను నిర్వీర్యం చేస్తూ హిందువుల మనోభావాలతో ఆడుకోవడం చూసాము. ప్రభుత్వం మాదిరిగా కాకుండా మన కూటమి ప్రభుత్వం లో ఇప్పుడు ఎన్నికైనటువంటి నూతన పాలకవర్గము దేవస్థాన అభివృద్ధికి,భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేసి చూపించాలని, కోరుతూ నూతనంగా ఎన్నికైనటువంటి శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన చైర్మన్, టీజీ. పాండురంగయ్య శెట్టి, పాలకమండలి సభ్యులు ఆదోని పట్టణం ప్రముఖ నాయి బ్రాహ్మణ సమాజానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన రంగస్వామి, ఆలూరు నియోజకవర్గం కురువ సామాజిక వర్గానికి చెందిన ఎండి హళ్లి సర్పంచ్ జెకె.సుధాకర్ లకు శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూటమి ముఖ్య నాయకులు బిజెపి రాష్ట్ర హైకోర్టు న్యాయవాది పురుషోత్తమ రెడ్డి కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ, ఆలూరు బిజెపి మండల కన్వీనర్ మల్లికార్జున, కర్నూలు జిల్లా ఉపర,సగర సంగం నాయకులు గోనభాయ్. గోపాల్, కౌతాళం టీడీపీ మండల కన్వీనర్ గోతలదొడ్డి సురేష్ నాయుడు, యువ నాయకులు రాకేష్ రెడ్డి, సకల సాలె మారుతి రావు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## భాష్యం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమం










**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు భాష్యం చైర్మన్ రామకృష్ణ ఆదోని భాష్యం టు పాఠశాలలో జెడ్ ఈ వో అయినటువంటి మాచాని కవిత ఆద్యంలో భాష్యం స్కూల్లో నేషనల్ సైన్స్ డే ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫిజిక్స్ లెక్చరర్ నరసన్న పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను స్మరించుకుంటూశాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే కోట్స్ ఇక్కడ ఉన్నాయి."సైన్స్ నిరంతర ప్రయాణం కొత్త ఆవిష్కరణల మూలం". "ప్రతి గొప్ప ఆవిష్కరణ ఒక ఆలోచనతో మొదలై తెలియని విషయాలను అన్వేషించే అభిరుచితో వృద్ధి చెందుతుంది" చెప్పడం జరిగింది. భాష్యం ప్రిన్సిపల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే కేవలం ఒక వేడుక మాత్రమే కాదు దేశ స్వయం సమృద్ధికి (సెల్ఫ్ రిలయన్స్ ఇండియా) సైన్స్ పునాది అని గుర్తుచేసే రోజు. ఇది యువతను 'ఏమిటి' 'ఎందుకు' అని ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని ప్రేరేపిస్తుంది. మరియు వైస్ ప్రిన్సిపల్ అంజి, ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, సైన్స్ టీచర్స్ నాగరాజు, జ్యోతి, విరుపాక్షి, నవీన్, ఆయేషా, వినోద్ రాఘవేంద్ర, బలరాం. ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం







**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 పల్లె వెలుగు**

పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. రైల్వే కాలనీలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను శనివారం సాయంత్రం కమిషనర్ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ – ప్లాస్టిక్ నియంత్రణ పై విద్యార్థులు ప్రదర్శించిన నమోనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి అమలు చేస్తున్న ప్లాస్టిక్–రహిత మరియు వ్యర్థ నిర్వహణ కార్యక్రమాలు చాలా బాగున్నాయని తెలిపారు. సింగిల్–యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు శాస్త్రీయ అవగాహనతో చేయడం సంతోషకరంగా ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమాలు కేవలం పాఠశాల స్థాయిలోనే కాకుండా, రాష్ట్రానికి మరియు దేశానికి ఆదర్శంగా నిలిచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, విద్యార్థులలో చిన్ననాటి నుంచే పర్యావరణ బాధ్యతను పెంపొందించడం ద్వారా కుటుంబాలు, సమాజం కూడా మారుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములై మానవాళికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ నియంత్రణకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ మఠం నిర్వాహకులు స్వామి సత్యానంద మహారాజ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శివరామకృష్ణ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శివరామకృష్ణ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కరస్పాండెంట్ మల్లెల శీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కరెస్పాండెంట్ మాట్లాడుతూ..విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, పరిశోధన దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయున్ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఎన్టీఆర్ పెన్షన్ పేదవారికి ఆసరా: టీడీపీ నేత చంద్రమౌళీశ్వర్ రెడ్డి

**మహానంది, పల్లె వెలుగు**



కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఎంతో ఆసరా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఒకరోజు ముందుగానే తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా ఫించన్లలను, టీడీపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నెలా ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పేదవారికి ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్, మాజీ సర్పంచ్ నరాల జయచంద్ర రెడ్డి, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజ్

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 28**




దేశాయ్ నెట్వర్క్ ఎంప్లాయ్ కాసిం భార్య తీవ్ర అనారొగ్యంతో ఎమ్మిగనూరు టౌన్ లో సాయిరాం హాస్పిటల్ లో అడ్మిట్ చేసారు, ఆమెకు ఓ పాజిటివ్ బ్లడ్ అత్యవసరం కావడంతో దేశాయ్ నెట్వర్క్ ఆధినేత గురురాజ్ దేశాయ్ కి ఈ విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ కు వెళ్ళి దాతకు రక్తదానం చేశారు, ఎంతో పెద్ద స్థాయిలో ఉన్నా కూడా ఆయన దగ్గర పనిచెసే వారికి స్వయంగా తనే వచ్చి రక్తదానం చెయ్యడం అనేది ఆయన యెక్క పెద్దమనస్సుకు అద్దంపడుతుందని కాసిం అన్నారు.

# గంగారంలో పౌర హక్కుల దినోత్సవం

**శ్రీరాంపూర్ ఫిబ్రవరి 28 :**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ రేకుల జ్యోతి రఘు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. కులమతాలకు అతీతంగా అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సర్పంచ్ రేకుల జ్యోతి రఘు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. ఎక్కడా కూడా అంటరానితనం అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ ఖ్యాతిని చాటాలి: రోటరీ క్లబ్ పిలుపు



**ఆళ్లగడ్డ, ప్రతినిధి ఫిబ్రవరి 28: పల్లె వెలుగు**



ఆళ్లగడ్డ పట్టణం పడకండ్ల కే.పి.జి హైస్కూల్‌లో శనివారం నాడు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టులపై అవగాహన కల్పించి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా పలు కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. 1928 ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నారని, ఆ ఆవిష్కరణను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1987 నుండి ప్రతి ఏటా ఈ రోజును 'నేషనల్ సైన్స్ డే'గా నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకొని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ కీర్తిని ప్రపంచవ్యాప్తం చేయడమే ఈ దినోత్సవ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులను శాస్త్రీయ దృక్పథంతో తీర్చిదిద్దుతున్న సైన్స్ ఉపాధ్యాయులు కళ్యాణి, లక్ష్మిరెడ్డి, జమాల్ భాషా, అశ్విని, శ్రీలక్ష్మిలను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలేపల్లె సత్యనారాయణ, ప్రముఖ నాయకులు టి.ఎం.సి. వేణుగోపాల్, శబరీష్ సత్యం, ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు లింగం సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలి**

**సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి**

**మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు**

**ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**





**మహానంది, పల్లె వెలుగు**

తప్పవని వాహనదారులను మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని నంద్యాల– గిద్దలూరు జాతీయ రహదారి గాజులపల్లె మెట్ట వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి,సరైన ధృవపత్రాలు, హెల్మెట్ లేని పలువురి వాహనదారులకు జరిమానాలు విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలు సీజ్ చేస్తామని, యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహనంది పోలీస్ సిబ్బంది మల్లికార్జున, శేఖర్, జనార్ధన్, కిషోర్ కుమార్, మురళి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులకు అన్యాయం



**-ఆదోనిలో పబ్లిక్ పేపర్ ఆలస్యం**

**-నీట్ ఐఐటి వంటి కోర్సులకు అర్హత కోల్పోతే ఎవరు బాధ్యత**

**-ఎమ్మిగనూరు కస్టోడియల్ అధికారులపై చర్యలేవి**

**-చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్ఐవో**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28**

ఎమ్మిగనూరులోనే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్, బిసి ఎస్టి మైనార్టీ సమైక్య నాయకుడు శేఖర్ ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఆర్పి వీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, కాజా,ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆఫ్రిది మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పేపర్లను పరీక్ష రాసే విద్యార్థులతో మోహించి వారితోనే భద్ర పరచడం ఎంతవరకు సమంజసం అని పేపర్ లీకేజీ జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు అన్నారు ముఖ్యంగా ఆదోని పట్టణంలో రెండు రోజుల క్రితం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రశ్న పత్రాన్ని 15 నిమిషాలు ఆలస్యంగా ఇచ్చి ముందుగానే లాక్కోవడం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు ప్రభుత్వం ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను పరీక్షకు అనుమతి ఇచ్చేది లేదని నిబంధన పెట్టింది కానీ విద్యార్థులకు మాత్రం సుమారు 15 నిమిషాలు ఆలస్యంగా ఇస్తే సమయం సరిపోక మార్కులు తక్కువగా వస్తే నీట్, ఐఐటి వంటి పరీక్షలకు వారు అర్హత కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి విద్యార్థులకు ఒక రూలు ఎగ్జామినర్లకు ఒక రులా అని వారు ప్రశ్నించారు ఆర్ ఐ ఓ మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని వారు ఆరోపించారు కాబట్టి ఇకనైనా స్పందించి తప్పు చేసిన ఎగ్జామినర్లపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడుతామని హెచ్చరించారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలి: పటేల్ రమేష్ రెడ్డి

విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం చివ్వెంల మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల ఎస్ టి బాలికల పాఠశాలలో అన్యువల్ డే , సెల్ఫ్ టీచింగ్ డే శ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గతంలో స్ప్రెడ్ ఇంటర్నేషనల్ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు కోతుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి, తన సొంత నిధులతో రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన మంకీ ప్రొటెక్షన్ గ్రిల్స్ , వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. అదేవిధంగా విద్యార్థులకు పరిశుభ్రమైన వంట సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్ తమ సొంత నిధుల నుండి రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన కిచెన్ , స్టోర్ రూమ్ భవనాన్ని ప్రారంభించారు.



# వధూవరులను ఆశీర్వదించిన ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి





పల్లె వెలుగు -డోన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి శనివారం కర్నూలు మరియు డోన్ పట్టణాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. కర్నూలులో: నగరంలోని వెంకటరమణ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన వరుడు చైతన్య, వధువు లక్ష్మి ప్రియల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఆయన హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం డోన్ పట్టణంలోని వీ కన్వెన్షన్ నందు నిర్వహించిన బచ్చు జనార్దన్ కుమారుని రిసెప్షన్ వేడుకలో మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సీనియర్ టీడీపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, ధర్మవరం మన్నె చిన్న నాగిరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు





మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజుల పల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ శాస్త్ర ప్రదర్శనలు రూపొందించి ఆవిష్కరించారు. సైన్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కరస్పాండెంట్ సిదీన్ సాముయోల్, ప్రిన్సిపల్ జీనాబాబు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పరిశోధన దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.?

# విద్యార్థులు పదిలో మంచి ఫలితాలు సాధించాలి

క్రీస్తు జ్యోతి పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే




మహానంది, పల్లె వెలుగు

విద్యార్థులు రాబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కరస్పాండెంట్ సిదీన్ సాముయోల్ తెలిపారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ సిదీన్ సాముయోల్, ప్రిన్సిపల్ జీనాబాబు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో బాగా రాసి మంచి ఫలితాలు సాధించి, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పాఠశాల ఎల్లప్పుడూ మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

# ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో-ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి









ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28

ఎమ్మిగనూరు పట్టణంలోని 27వ వార్డు టీబీపీ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాప్య, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్లు అందజేశారు.(ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకాలతోపాటు డీఎస్సీ మరియు కానిస్టేబుల్ నియామకాలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది, పట్టణ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు అంశంపై విచారణ జరపాలని అసెంబ్లీలో అవకాశం కల్పించాలి

రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 28

పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ కల్తీ వంటి అత్యంత సున్నితమైన అంశంపై అసెంబ్లీ కౌన్సిల్‌లో పూర్తి స్థాయి చర్చ జరగాలని ప్రతిపక్షం పట్టుబడుతున్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చర్చను తప్పించుకుందని ఆయన ఆరోపించారు. ప్రజలకు నిజాలు తెలియకూడదనే ఉద్దేశంతోనే సభను ముందుగానే ముగించారని విమర్శించారు. లడ్డూ తయారీలో భాగస్వామ్యమైన సంస్థలతో ఉన్న అనుబంధాలు బయటపడతాయనే భయంతోనే ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని మూసివేయాలనుకుంటోందని పేర్కొన్నారు. తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన పవిత్ర క్షేత్రాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. భక్తుల విశ్వాసానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరికాదని స్పష్టం చేశారు. నిజంగా హిందూ ధర్మంపై అంతగా శ్రద్ధ ఉంటే, పూర్తి స్థాయి న్యాయ విచారణకు ఆదేశించి బాధ్యులపై కఠిన



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ఈ విషయంలో స్పష్టమైన వైఖరి తీసుకోకుండా మాటలు మార్చడం బాధాకరమని, ప్రజల ముందు ఒక విధంగా మాట్లాడి, అసెంబ్లీలో మరో విధంగా ప్రవర్తించడం సరైంది కాదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేరును లాగి రాజకీయ లాభం పొందాలనే ప్రయత్నం తప్ప, అసలు సమస్యపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఇక రాష్ట్రంలోని సామాన్య ప్రజల సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధరలపై స్పష్టత లేకపోవడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడం, నూతన పెన్షన్ దారుల ఫైళ్లు పెండింగ్‌లో ఉండటం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వంటి అంశాలపై ప్రభుత్వం మౌనం పాటిస్తోందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కేవలం ప్రచార కార్యక్రమాలపై దృష్టి పెట్టడం అనవసరమని, "థాంక్స్ లోకేష్ వంటి ఫ్లెక్సీలు అన్ని నియోజకవర్గల లో ఉన్న పట్టణ కూడలిల్లో, కాలేజెస్ ఎదుట ఏర్పాటు చేసి ప్రజల డబ్బును వృథా చేయడం తగదని విమర్శించారు. ఖజానా నిధులను అభివృద్ధి పనులకు వినియోగించాల్సిందిపోయి ప్రచారానికి ఖర్చు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, తిరుపతి లడ్డూ అంశంపై పారదర్శక విచారణ జరిపించాలని, అసెంబ్లీలో పూర్తి స్థాయి చర్చకు అవకాశం కల్పించాలని ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# వైజ్ఞానిక రంగానికే తలమాణి కం సర్ సివి రామన్





మండల విద్యాధికారి రఘునాథ్

వైజ్ఞానిక శాస్త్రానికి వైద్యుడు సివి రామన్

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 28

వైజ్ఞానిక రంగానికే తల మాణికం సివి రామన్ అని, సైన్సే నా మతం జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఖని అని, ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికి వైద్యుడు సివి రామన్ అని మండల విద్యాధికారి రఘునాథ్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన నందవరం ప్రాథమిక పాఠశాల (స్పెషల్) నందవరం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ సివి రామన్ సైన్స్ లో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయసంగా ఛేదించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ అని అన్నారు. వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారన్నారు. అంతేకాకుండా వైజ్ఞానిక రంగంలో ఆసియా ఖండంలో తొలి నోబెల్ బహుమతి అందుకున్న కాంతిపుంజమన్నారు. భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన భారతరత్న అవార్డు అందుకున్న తొలి విజ్ఞాన కెరటం అన్నారు. మండలంలోనే ప్రాథమిక స్థాయిలో మొదటిసారిగా విద్యార్థులు ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను చూసి వారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను చూసి చాలా ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులు వారి ఆలోచనలకు, వారి ప్రతిభకు తగ్గట్టుగా కృషిచేసి భవిష్యత్తులో విద్యార్థులు మంచి విద్యావేత్తలుగా, వైజ్ఞానిక వేత్తలుగా ఎదగడానికి వారికి సరైన మార్గదర్శకాలను అందించాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులలో ఉత్తమ వాటిని ఎంపిక చేసి విద్యార్థులకు



బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘునాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కాజా హుస్సేన్, మహబూబ్ బాషా, గౌతమి ప్రియదర్శిని, విద్యాలక్ష్మి, నాగరాజు, సి ఆర్ ఎం టి లు ఉరుకుందు, పుల్లన్న, ఐఈ ఆర్ టి ప్రశాంత్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com